# జాతీయ ఫోరం ఆఫ్ బి.ఎస్.ఎన్.ఎల్ యూనియన్స్ & అసోసియేషన్

## (NFTE, SEWA, BTEU, TEPU, PEWA, TOA)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్ –విజయవాడ.

**టు**

**కామ్రేడ్ పి.అశోక్‌బాబు, సర్కిల్ కార్యదర్శి, బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.యూ&**

**కన్వీనర్, బి.ఎస్.ఎన్.ఎల్. యూనియన్స్ & అసోసియేషన్స్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ.**

డియర్ కామ్రేడ్,

విషయము:– బి.ఎస్.ఎన్.ఎల్. లో అన్ని యూనియన్స్ మరియు అసోసియేషన్స్ 3వ పి.ఆర్.సి. సాధన కొరకు నిరవధిక సమ్మెలోకి వెళ్ళు కార్యక్రమము సంయుక్తము నిర్ణయించుటకు మీరు తాత్కాలికము ది: 27.07.2017 తలపెట్టిన ఒక రోజు సమ్మె వాయిదా వేయవలయును అనే మా అభ్యర్ధనకు మీరు ది: 15.07.2017 వ్రాసిన ప్రత్యుత్తరమునకు మా సమాధానము.

–x–

ది: 15.07.2017న పంపిన సమాధానం పరిశీలించిన పిదప పి.ఆర్.సి. సాధన కంటే మైలేజి కోసం ప్రాకులాడుచున్నట్లు సుస్పష్టముగా అర్ధమగుచున్నది. ఈ మైలేజిని రానున్న కాలంలో మీ ట్రేడ్ యూనియన్ అవసరాలకు వాడుకోవాలనుకుంటున్నట్లు సుస్పష్టమగుచున్నది. పి.ఆర్.సి. అనే ది "ఎఫర్టిబిలిటి" అనే పెద్ద మరియు క్లిష్టమైన సమస్య మధ్యకొట్టిమిట్టాడుచున్నది. దానిని సాధన కొరకు అందరం కలిసి నిరవధిక సమ్మెలోకి వెళ్ళుటకు తాత్కాలికము మీరు తలపెట్టిన ఒకరోజు సమ్మెను వాయిదా వేసుకోమనికోరుట జరిగినది. కాని మీరు సమ్మెవాయిదా వేసుకోమన్నారు అనే విషయమునకు బహు ప్రచారము కల్పించి, నిరవధిక సమ్మెలోకి వెళ్ళు విషయం మరుగునపర్చి సభ్యులను చీకటిలో ఉంచాలని భావించారు. ట్రేడ్ యూనియన్ విధానంలో ఇది సరైన పంధాకాదు. మా ఫోరం కన్వీనర్‌గా మరియు ఎన్.ఎఫ్.టి.ఇ. సర్కిల్ కార్యదర్శిగా మీకు మద్దతు ప్రకటించి 45 ని॥లు అనేక అంశములపై సాగిన నా ఉపన్యాసం అనంతరం కరతాలధ్వనుల మధ్య ధన్యవాదములు ప్రకటించి రెండు రోజుల అనంతరం, 25 సం॥ల పైబడి ట్రేడ్ యూనియన్ అనుభవం కలిగి మీకు మద్దతు విషయంలో సందేహము ఏర్పడం విస్మయానికి గురి చేయుచున్నది. ఏది ఏమైనా అది మీ విజ్ఞతకే వదిలివేయుచున్నాము.

మీ ఫోరం ది: 02.06.2017న ఏర్పాటు చేసిన యూనియన్స్ & అసోసియేషన్స్ సమావేశములో ది: 27.07.2017న సమ్మె చేయవలయును అని ఏకగ్రీవముగా ఆమోదించిన అంశము అనేది పచ్చి అబద్ధము. అబద్దాలు ప్రచారము చేయవద్దు అని మనవి చేయుచున్నాను. ది: 02.06.2017న ఫోరం మీటింగుకు అధ్యక్షత వహించిన ఎ1 బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.ఎ. ప్రధానకార్యదర్శి కా॥ప్రహ్లాదరాయ్, పి.ఆర్.సి. అనే ఒక అంశమును మాత్రమే ఎజెండాలో పెట్టవలయును లేనిచో మేము పాల్గొము అని అదే రోజున సుస్పష్టము చెప్పటం జరిగినది అనేది వాస్తవము కాదా! ఈ కారణం చేతనే ఎ1 బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.ఎ. ఆందోళనకు దూరంగా ఉంటున్నది అనేది అన్ని యూనియన్స్ / అసోసియేషన్స్ తెలియును. ఎన్.ఎఫ్.టి.ఇ. తరుపున హాజరైన కా॥రాజమౌళి, మా ఫోరం ది: 24.05.2017న సమావేశమై ఆందోళనా కార్యక్రమము రూపొందించిన తెలియజేయుట జరిగినది. మరి ఇన్ని భిన్న అభిప్రాయము ఉండగా ఏకగ్రీవము నిర్ణయం తీసుకున్నారు అని అబద్దాలు ప్రచారం చేయుట ఎంతవరకు సమంజసం ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకున్నట్లయితే కా॥ అభిమన్యు మీ ఫోరంకు సంబంధించిన కొందర్ని తీసుకుని ఎన్ఎఫ్‌టిఇ యూనియన్ ఆఫీసుకు ఎందుకు వెళ్ళునట్లు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కనుక ది: 02.06.2017న ఏకాభిప్రాయం లేదు అనేది స్పష్టమగుచున్నది.

మా ఫోరం ది: 24.05.2017న సమావేశమై పి.ఆర్.సి.పై ఆందోళన కార్యక్రమము ప్రకటించిన అనంతరం కా॥అభిమన్యు ది: 02.06.2017న ఫోరం సమావేశము ఏర్పాటు చేసి అర్జెంటుగా ఆందోళన కార్యక్రమము ప్రకటించిన విషయం వెబ్‌సైటు

చూచే ప్రతి సామాన్య కార్యకర్తకు సహితం అర్ధం అవుతుంది. ఎన్.ఎఫ్.టి.ఇ. యూనియన్ ఆఫీసుకు వచ్చి మీరు నిర్ణయించిన ఆందోళన కార్యక్రమముల అనంతరం అందరం కలసి ఆందోళన చేద్దాము అని చెప్పిన మాటలు వాస్తవము కాదా! దానిని అనుసరించిఏ కదా మేము మీకు ఇచ్చిన అప్పీలు, ఇదే రకమైన అప్పీలను మా ఫోరం యొక్క ప్రధాన కార్యదర్శిలందరు మీ ఫోరంకు ఇవ్వగా ది: 13.07.2017 న ఎస్.ఎన్.ఇ.ఎ. ప్రధానకార్యదర్శి కా॥శభాష్టియన్ అంగీకరించిన విషయం మీకు తెలియదు అని అనుకోను. మీ యూనియన్ ఒక్కటే అంగీకరించకపోవుటకు కారణం ఏమిటి? మీకు పి.ఆర్.సి. కాకుండా హిడెన్ ఏజెంట్ ఏమైనా ఉన్నదా! అనేది ప్రతివారికి కలుగుచున్న అనుమానం. సి.పి.ఎం. ఎం.పి. శ్రీ తపనసేన్, డైరెక్షన్ ప్రకారమే సమ్మెలోకి కా॥ అభిమన్యూ వెళ్ళారేగాని, కార్మికుల మనోభావాలకు అనుగుణంగా కాదు అనేది కార్పోరేటు ఆఫీసులతో అందరు అనుక్ను మాట వాస్తవం కాదా! దీనికి అనుగుణంగా మాత్రమే కా॥ అభిమన్యూ వ్యవహారశైలి ఉన్నది. ది: 12.07.2017న కార్పోరేటు ఆఫీసు ఎస్.ఆర్.సెక్షన్ వారు కా॥అభిమన్యూ కు ఫోన్ చేసి పి.ఆర్.సి. సమస్యపై డైరెక్టర్ (హెచ్.ఆర్.) తో చర్చించుటకు రావలసినదగా కోరగా మేము బోర్డుతో మాత్రమే చర్చిస్తాము అని నిరాకరించిన మాట వాస్తవం కాదా! అంటే సమస్య పరిష్కారం కంటే – సమ్మె కొనసాగించడాని ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలియుచున్నది. పరిపక్వతగల నాయకత్వం చర్చల కొరకు వచ్చేర ఏ అవకాశము వదులుకోదు అని చరిత్ర చెప్పుచున్న సత్యం– సి.పి.ఎం. యం.పి. శ్రీ తపనసేన్–డైరెక్షన్ ప్రకారం– సమ్మె కొనసాగించలా! లేక ఒక రోజు సమ్మె వాయిదా వేసుకొని అందరం కలిసి ముందుకు సాగడమా అనే అంశాలలో శ్రీ తపనసేన్, మాట ప్రకారం సమ్మె కొనసాగించి– ఐక్యతకు గండి కొట్టాలని కా॥ అభిమన్యు నిర్ణయించుకున్నట్లు సుస్పష్టముగా అర్ధమగుచున్నది.

తరువాత పి.ఆర్.సి.కి. సంబంధంలేని అంశములు సమ్మె నోటీసులో పెట్టిన మాట 100% నిజం,30% రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టు డైరెక్ట్ రిక్రూట్స్ అనేది– పి.ఆర్.సి.తో సంబంధంలేని అంశము. ఈ అంశమును పి.ఆర్.సి. ముందు జరిగిన ఆందోళన కార్యక్రమములలో పెట్టాము. పి.ఆర్.సి. తరువాత కూడా దానిని సాధించి తీరుతాము. ఇది. పి.ఆర్.సి.తో సంబంధము లేని అంశము నందు పి.ఆర్.సి. సాధించుకుంటే –30% రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లాంటి అనేకమైన క్లిష్టమైన సమస్యలు సాధించకొనవచ్చును అనే విషయములను గమనములోనికి తీసుకోవలయును.

తరువాత పెన్షన్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీ యూనియన్‌కు లేదు. ఎందుకనగా 1) పెన్షన్ కు సంబంధించి 2000 సం॥లో 1972 పెన్షన్ రూప్ 37ఎ గా మార్పు చేయించి డాట్ మొత్తం బి.ఎస్.ఎన్.ఎల్.గా రూపాంతరము చెందినప్పుడు ప్రభుత్వమే పెన్షన్ మొత్తం చెల్లించాలి అనే డిమాండుతో ఆందోళన చేయుచున్నప్పుడు, పెన్షన్ అనేది సమస్యలేదు. ఎన్.ఎఫ్.టి.ఇ. దానిని సమస్య చేయున్నది. "పెన్షన్ ఈజ్ టెన్షన్ ఆఫ్ ఎన్.ఎఫ్.టి.ఇ." అన్ని ఎగతాళి చేసినది మీ యూనియన్ కాదా! 2) కేంద్ర ప్రభుత్వములోని – ఆర్థికశాఖ, పెన్షన్ మంత్రిత్వశాఖ మరియు కమ్యూనికేషన్ శాఖలను ఐక్యపర్చి–బి.ఎస్.ఎన్.ఎల్ కు100% పెన్షన్ ప్రభుత్వమే చెల్లించాలి అనే కేంద్రమంత్రి మండలి ది: 29.09.2000న తీసుకున్న నిర్ణయం– బి.ఎస్.ఎన్.ఎల్.చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన అంశము అనేది నిర్ద్వందమైన అంశము. ఇది కేవలం ఎన్.ఎఫ్.టి.ఇ. ద్వారా మాత్రమే సాధ్యపడినది. అనేది కూడా జగమెరిగిన సత్యం. కాని ఇంత ఘనమైన పెన్షన్ సాధనకు మీరు గుర్తింపులోనికి వచ్చిన తరువాత తూట్లు పొడిచిన ది: 15.06.2006న సరండర్ చేసారు అనేది కూడా చరిత్ర చెప్పుచున్న సత్యం. 3) మరల ఎన్.ఎఫ్.టి.ఇ. గుర్తింపులోనికి వచ్చిన తరువాత మాత్రమే ప్రధానమంత్రి కార్యాలయం దృష్టికి ఎన్.ఎఫ్.టి.ఇ. ప్రధానకార్యదర్శి కా॥ చండేశ్వరి సింగ్ తీసుకొని వెళ్ళుట ద్వారా మాత్రమే మరల 100% పెన్షన్ పునరుద్ధబడినది అనేది చరిత్ర చెప్పుచున్న సత్యం.

ముందు పి.ఆర్.సి. సాధించుకుంటే – దానికి సంబంధించిన అనుబంధ విషయములు చర్చల ద్వారా సాధించుకోవచ్చు అనేది అన్ని యూనియన్స్ అభిప్రాయము. టెర్మస్ ఆఫ్ రిఫరెన్స్ లేని అవసరమైన అంశాలు చాలా ఉన్నాయి. ఇతర అంశాలు సమ్మె డిమాండ్స్‌లో పెట్టి, పి.ఆర్.సి. అంశమును నిర్వీర్యము చేయవద్దు అని మరియొక సారి మనవి చేయుచున్నాము. సమ్మెలు చట్టంలోని అంశములు అని ఎప్పుడు ప్రభుత్వం చెప్పదు. అలా అని మనం ఎప్పుడు సమ్మె చేయడం మానలేదు. ఇది వేరే అంశము మరియు పి.ఆర్.సి.కి అసలు సంబంధము లేని అంశము. పి.ఆర్.సి.ని నిర్వీర్యం చేసే కార్యక్రమములు మానుకోవాలని మరియొకసారి మనవి చేయుచున్నాము.

ది: 04.07.2017న పే రివిజన్ ద్వారా ఉత్పన్నమగు రూ. 2500/-లు కోట్లు ఏవిధంగా సమకూర్చుకుంటారు అనే దానిపై మన సి.ఎం.డి. సవివరంగా వివరణ ఇచ్చుట జరిగినది. దానిలో భాగంగా వాస్తవ స్కేలు పై పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లించుట ద్వారా రూ. 1000/-లు కోట్లు మిగులును అని తెలియజేయుట జరిగినది అని అందరికి తెలియును

తరువాత భారతదేశం మొత్తం మీద 30 వేల మంది స్టాగ్నేషన్‌తో భాదపడుటకు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ పేరివిజన్‌లో లేని కష్టాలు, నష్టాలు స్టాఫ్ 2వ పే రివిజన్‌లో ఎదుర్కొన్నారు. అందుకు కారణం బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.యు. యూనియన్ మరియు వ్యక్తిగతంగా మీరు, ఎందుకనగా 2వ పే రివిజన్ కమిటీలో మీరు మెంబరు మీరు అనుసరించిన ఒంటెద్దు పోకడల విధానాల వలన యావత్తు భారతదేశ బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికులు పడరాని నష్టాలు ఎదుర్కొన్నారు. దానికి పరిష్కార మార్గం చూపలేకపోయారు. పే రివిజన్ కమిటీ అడిగిందే మేము ఇచ్చాము అని డైరెక్టర్ హెచ్.ఆర్ / ఫైనాన్స్ వాదించగా స్టాఫ్‌సైడ్ వద్ద సమాధానం లేదు. అప్పుడు మీరు మౌనం వహించారు. సమస్య మీరు సృష్టించారు. కాని పరిష్కారం చూపలేకపోయారు అనేది అందరికి తెలిసిన విషయం.

నిరవధిక సమ్మె మేము మొదట్లో చేయాలని చూచించలేదు. రెండు దశల ఆందోళన అనంతర మూడవ దశ ఆందోళనకు మనము సిద్ధమైతున్న తరుణములో అందరం కలసి ఒక సిమ్మెంటింగు ఫోర్సుగా వెడదాము అని మాత్రం సూచించాను. దానిని మీరు మైలేజి కోసం వక్రీకరించారు. నేను సర్కిల్‌స్థాయిలోని నాయకత్వమును ఆల్ ఇండియా స్థాయిలో నాయకత్వమును ఒప్పించే విధము ప్రయత్నములు చేయమని కోరాము తప్ప మిమ్మల్ని నిర్ణయం చేయమని కోరలేదు. మరియొకసారి మా అప్పీలును అధ్యాయనం చేయవలసినదిగా మనవి.

చివరగా మీకు అప్పీలు చేయుట ఏమనగా అందరం కలిసి పి.ఆర్.సి. సాధనకు తీవ్రస్థాయిలో ఉద్యమిదా&ం. అందుకు అందరం కలిసి కట్టుగా ముందుకు సాగవలయును. దీనిని సాకారం చేయుటకు 27న తలపెట్టిన సమ్మె తాత్కాలికముగా వాయిదా వేసుకోవలసినదిగా మనవి చేయుచున్నాము. 27న మేము సమ్మెలో పాల్గొనుటకు నోటీసు ఇచ్చే సమయం కూడా లేదు. ఐక్యత కావాలి అనుకుంటే కొంతమేరకు త్యాగం తప్పదు. సమ్మెలో ఎ1 బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.ఎ, ఎన్.ఎఫ్.టి.ఇ., ఎస్.ఇ.డబ్ల్యూ.ఎ, టి.ఇ.పి.యు, పి.ఇ.డబ్ల్యూ.ఎ, ఎస్.ఎన్.ఎ.టి.టి.ఎ, పాల్గొనుటలేదు. దాదాపు 50% స్టాఫ్ పాల్గొని సమ్మె ఏవిధంగా సఫలీకృతా కాగలదో ఆలోచించవలసినదిగా కోరుచున్నాను.

తోటి యూనియన్స్‌ను సోదరి యూనియన్స్‌గా కాకుండా శత్రు యూనియన్ భావంతో చూడం మానుకోవలసినదిగా మనవి చేయుచున్నాను. మేముపూలు వేస్తే మీరు రాళ్ళు వేయుచున్నారు. మేము ప్రేమిస్తుంటే మీరు ద్వేషించుచున్నారు. మేము దగ్గరకు వస్తుంటే మీరు దూరం జరుగుతున్నారు. ట్రేడ్ యూనియన్స్‌లో ఇవి అంత ఆరోగ్యకరమైన పరిణామములు కావు. ఎన్.ఎఫ్.టి.ఇ. లేకుండా బి.ఎస్.ఎన్.ఎల్. రక్షించడం సాధ్యం కాదు అనే విషయం కా॥ అభిమన్యు సి.ఎస్. ఎన్.ఎఫ్.టి.ఇ. ఎ.పి. వద్ద హైదరాబాదులో ప్రస్తావించిన విషయం మీకు గుర్తుకు తెచ్చుచున్నాము.

ఐక్య ఉద్యమం కార్యచరణకు మీరు ముందుకు వస్తారు అని ఆశించుచూ.....

అభినందనలతో....

కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - ఐక్య ఉద్యమాలు - జిందాబాద్

ఇట్లు

భవదీయుడు

**(సి. హెచ్. చంద్రశేఖరరావు)**

సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.ఇ., ఎ.పి. &

కన్వీనర్,జాతీయఫోరం ఆఫ్ యూనియన్స్ &

అసోసియేషన్స్, ఆంధ్ర సర్కిల్, విజయవాడ.